# వాసుదేవోపనిషత్తు

– బ్రహ్మశ్రీ మంగిపూడి వేంకట శాస్త్రి

**ఉపోద్ఘాతము :**

ఈ వాసుదేవఉపనిషత్ అనునది సామవేద వైష్ణవ ఉపనిషత్. ఇందులో ఊర్ధ్వత్రిపుండ్రధారణావిధి చెప్పబడినది. ఈ ఉపనిషత్లో గోపీచందనధారణ గురించి దాని ఫలితం గురించి చెప్పబడినది. సాక్షాత్తుగా భగవానుని ద్వారా తెలియచేయబడిన ఊర్ధ్వత్రిపుండ్రధారణా అనే ఉపాసనతో భక్తుడు అగు సాధకుడు ఊర్ధ్వరేతస్కుడు అవుతాడు. ఉత్తమగతిని పొందుతాడు.

**అనంతరం యథాశక్తి అనువాదం**

నారదమహర్షి వాసుదేవభగవానుని గూర్చి హేభగవన్! వాసుదేవా! దయతో ద్రవ్య–మంత్ర–స్థాన మొదలైన వివరములతో సహా ఊర్ధ్వపుండ్రవిధిని నాకు తెలుపుము అని ప్రార్థించెను. వాసుదేవభగవానుడు పలుకుతున్నాడు. మోక్షం కోరువారి శ్రేయస్సును గూర్చి అడుగుతున్నావు సంతోషము. చెప్పుచున్నాను వినుము. “విష్ణుచందనము (గోపీచందనము) వైకుంఠమున ఉత్పన్నమైనది. నాకు అత్యంత ప్రీతికరము. నా భక్తులైన బ్రహ్మ మొదలైన వారిచేత కూడా ధరింపబడేది. నేను కూడా అట్టి విష్ణుచందనమును నిత్యం ధరిస్తాను. గోపికలు నా దేహమునకు రాసి మరలా నీటితో కడిగేవారు కావున దానికి గోపీచందనము అనే పేరు కూడా వచ్చినది. చక్రతీర్థము మధ్యలో పసుపుపచ్చవర్ణముతో కూడినది. ఇట్టి గోపీచందనం ముక్తిని కూడా కలిగించునదై ఉన్నది. గోపీచందనమునకు నమస్కరించి చేతితో తీసుకుని, విష్ణుదేహము నుండి పుట్టియున్నావు, చక్రాయుధముపై పూతగా ఉన్నావు, ధరించుటచేతనే ముక్తిని కలగజేయునట్టి నీకు నమస్కారము అని ప్రార్థించాలి. విష్ణు

గాయత్రీ మొదలైన మంత్రములతో జల సమ్మిళితము చేయవలెను. కేశవాది నామములతో గోపీచందనమును ధరించవలెను. బ్రహ్మచారీ, వానప్రస్థుడు ఇద్దరు లలాటముపై, హృదయముపై, కంఠముపై, బాహుమూలములయందు విష్ణు గాయత్రీ మంత్రము లేదా కృష్ణ మొదలైన నామములతోగాని ధరించవలెను. మూడుమారులు అభిమంత్రించి, గృహస్థుడు, శంఖము, చక్రము, గదా, చేతియందు ధరించు ఓ ద్వారకా నివాసి అయిన అచ్యుత, గోవింద, పుండరీకాక్ష, నిన్ను శరణువేడుతున్న నన్ను రక్షించు అని ధ్యానిస్తూ, నుదురు మొదలైన ప్రదేశముల యందు వెనుకవలెనే ధరించాలి. సన్యాసి చూపుడువేలితో శిరస్సుయందు, నుదుటియందు, హృదయ ప్రదేశములయందు ప్రణవము ఉచ్చరిస్తూ ధరించవలెను.

త్రిపుండ్రములు ఎందుకనగా? త్రేతాగ్నులు, మూడుఛందస్సులు మూడు కాలములు, మూడు అవస్థలు, మూడువర్ణముల సముదాయము ప్రణవముకనుక మూడు పుండ్రములు ధరించాలి. పరమహంస అయిన సన్యాసి లలాటముయందు ఒక ఊర్ధ్వపుండ్రమును ధరించాలి. ప్రకాశిస్తున్న ఆత్మజ్యోతివలే దాన్ని ధ్యానించుట చేత నా సాయుజ్యమును పొందుతున్నాడు. లేదా హృదయమునందు ఒక్క ఊర్ధ్వపుండ్రమును ధరించి దాని హృదయకమలముయందు సూక్ష్మరూపమున ప్రకాశిస్తున్న పరమాత్మగా దాన్ని ధ్యానిస్తూ దానికి ఇది ప్రతీక అని భావిస్తూ ఏకాగ్రచిత్తుడై ఎవరు నన్ను ధ్యానిస్తూ ఉన్నారో నిశ్చయముగా వారు మోక్షమును పొందుతున్నారు. నా స్వరూపమునుగూర్చి తెలుపుతున్నాను వినుము. మొదలు–మధ్య–చివరలేనిది, రెండవదిలేనిదైన పరబ్రహ్మము నేను. భక్తికి మాత్రమే నేను తెలియబడుతాను. భక్తితో మాత్రమే నన్ను వశం చేసుకొనుట సాధ్యము. పూవులలో గంధములాగా, నువ్వులలో తైలమువలే, పాలలో నేయివలే, అన్ని కదిలేవాటిలో కదలనివాటిలో కూడా నేను అంతర్లీనముగా ఆత్మస్వరూపుడనై ఉన్నాను. సన్యాసి ఊర్ధ్వదండము, ఊర్ధ్వరేతస్కుడై, ఊర్ధ్వపుండ్రమును

ధరించి, ఊర్ధ్వమునకల బ్రహ్మరంధ్రమును ఛేదించుకుని కైవల్యమును పొందుచున్నాడు. ఒకవేళ గోపీచందనము దొరకనప్పుడు తులసీమొక్క మొదట్లో ఉన్న మట్టినైనా ధరించవచ్చును. తరువాతరోజు కొన్ని ప్రాయశ్చిత్తమంత్రములను పఠించి మరలా గోపీచందనమును ధరించినట్లైతే దోషముపోవును అని చెపుతూ ఈ ఉపనిషత్తును పారాయణ చేసిన కూడా అన్ని పాపముల నుండి విడువబడి ఉత్తమగతికి వెళతాడు" అని వాసుదేవుడు నారదునికి ఉపదేశించెను.

స్వస్తి

# వాసుదేవోపనిషత్ (సామవేదీయ)

**శ్లో.** యత్సర్వహృదయాగారం యత్ర సర్వం ప్రతిష్ఠితం ।
వస్తుతో యన్నిరాధారం వాసుదేవపదం భజే ॥

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ । సర్వాణి సర్వం బ్రహ్మోపనిషదం
మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోద నిరాకరణమ
స్త్వనిరాకరణం మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే
మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ వాసుదేవోపనిషత్ ప్రారంభః**

**ఊర్ధ్వపుంద్రవిధిజిజ్ఞాసా**

ఓం నమస్కృత్య భగవాన్నారదః సర్వేశ్వరం వాసుదేవం పప్రచ్ఛ
అధీహి భగవన్నూర్ధ్వపుంద్రవిధిం ద్రవ్యమంత్రస్థానాదిసహితం మే బ్రూహీతి ।

**గోపీచందనస్వరూపం**

తం హోవాచ భగవాన్వాసుదేవో వైకుంఠస్థానాదుత్పన్నం
మమ ప్రీతికరం మద్భక్తైర్బ్రహ్మాదిభిర్ధారితం విష్ణుచందనం
మమాంగే ప్రతిదినమాలిప్తం గోపీభిః ప్రక్షాలనాద్గోపీచందన
మాఖ్యాతం మదంగలేపనం పుణ్యం చక్రతీర్థాంతఃస్థితం
చక్రసమాయుక్తం పీతవర్ణం ముక్తిసాధనం భవతి ।

## గోపీచందనోద్ధారధారణయోర్విధానం

అథ గోపీచందనం నమస్కృత్వో ద్ధృత్య ।
గోపీచందన పాపఘ్న విష్ణుదేహసముద్భవ ।
చక్రాంకిత నమస్తుభ్యం ధారణాన్ముక్తిదో భవ ।
ఇమం మే గంగే ఇతి జలమాదాయ విష్ణోర్నుకమితి మర్దయేత్ ।
అతో దేవా అవంతు న ఇత్యేతన్మంత్రైర్విష్ణుగాయత్ర్యా కేశవాదినామభిర్వాధారయేత్ ।

## బ్రహ్మచార్యాదీనాం ధారణా ప్రకారః

బ్రహ్మచారీ వానప్రస్థో వా
లలాటహృదయకంఠబాహూమూలేషు వైష్ణవగాయత్ర్యా
కృష్ణాది నామభిర్వాధారయేత్। ఇతి త్రివారమభిమంత్ర్య
శంఖచక్రగదాపాణే ద్వారకానిలయాచ్యుత । గోవింద
పుండరీకాక్ష రక్ష మాం శరణాగతం । ఇతి ధ్యాత్వా
గృహస్థో లలాటాది ద్వాదశ స్థలేష్వనామికాంగుళ్యా
వైష్ణవగాయత్ర్యా కేశవాది నామభిర్వాధారయేత్ ।
బ్రహ్మచారీ గృహస్థో వా లలాట హృదయ కంఠ బాహూమూలేషు
వైష్ణవగాయత్ర్యా కృష్ణాది నామభిర్వా ధారయేత్ ।
యతిస్తర్జన్యా శిరోలలాటహృదయేషు ప్రణవేనైవ ధారయేత్ ।

## త్రిపుండ్రస్య త్రిమూర్త్యాదిరూపత్వం

బ్రహ్మాదయస్త్రయో మూర్తయస్తిస్రో వ్యాహృతయస్త్రీణి ఛందాంసి
త్రయోఽగ్నయ ఇతి జ్యోతిష్మంతస్త్రయః కాలాస్తిస్రోఽవస్థాస్త్రయ
ఆత్మానః పుండ్రాత్రయ ఊర్ధ్వా అకార ఉకారో మకార ఏతే
ప్రణవమయోర్ధ్వపుండ్రాస్తదాత్మా సదేతదోమితి । తానేకధా

సమభవత్ । ఊర్ధ్వమున్నమయత ఇత్యోంకారాధికారీ ।
తస్మాదూర్ధ్వపుండ్రం ధారయేత్ । పరమహంసో లలాటే
ప్రణవేనైక మూర్ధ్వపుండ్రం వా ధారయేత్ ।

### వాసుదేవధ్యానప్రకారః

తత్త్వప్రదీపప్రకాశం స్వాత్మానం పశ్యన్యోగీ
మత్సాయుజ్యమవాప్నోతి । అథ వా న్యస్త హృదయపుండ్రమధ్యే
వా హృదయకమలమధ్యే వా ।
తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితా ।
నీలతోయదమధ్యస్థాద్విద్యుల్లేఖే వ భాస్వరా ।
నీవా రశూకవత్తన్వీ పరమాత్మా వ్యవస్థిత ఇతి ।
అతః పుండ్రస్థం హృదయపుండరీకేషు తమభ్యసేత్ ।
క్రమాదేవం స్వాత్మానం భావయేన్మాం పరం హరిం ।
ఏకాగ్రమనసా యో మాం ధ్యాయతే హరిమవ్యయం ।
హృత్పంకజే చ స్వాత్మానం స ముక్తో నాత్ర సంశయః ।
మద్రూపమద్వయం బ్రహ్మ ఆదిమధ్యాంతవర్జితం ।
స్వప్రభం సచ్చిదానందం భక్త్యా జానాతి చావ్యయం ।

### వాసుదేవస్య సర్వాత్మత్వం

ఏకో విష్ణురనేకేషు జంగమస్థావరేషు చ ।
అనుస్యూతో వసత్యాత్మా భూతేష్వహమవస్థితః ।
తైలం తిలేషు కాష్ఠేషు వహ్నిః క్షీరే ఘృతం యథా ।
గంధః పుష్పేషు భూతేషు తథాత్మావస్థితో హ్యహం ।

## వాసుదేవధ్యానస్థానేషు గోపీచందనధారణం

బ్రహ్మరంధ్రే భ్రువోర్మధ్యే హృదయే చిద్రవిం హరిం ।
గోపీచందనమాలిప్య తత్ర ధ్యాత్వాప్నుయాత్పరం ।
ఊర్ధ్వదండోర్ధ్వరేతాశ్చ ఊర్ధ్వపుండ్రోర్ధ్వయోగవాన్ ।
ఊర్ధ్వం పదమవాప్నోతి యతి రూర్ధ్వచతుష్కవాన్ ।
ఇత్యేతన్నిశ్చితం జ్ఞానం మద్భక్త్యా సిధ్యతి స్వయం ।
నిత్యమేకాగ్రభక్తిః స్యాద్గోపీచందనధారణాత్ ।

## గోపీచందనభస్మనోర్ధారణవిధిః

బ్రాహ్మణానాం తు సర్వేషాం వైదికానామనుత్తమం ।
గోపీచందనవారిభ్యా మూర్ధ్వపుండ్రం విధీయతే ।
యో గోపీచందనాభావే తులసీమూల మృత్తికాం ।
ముముక్షుర్ధారయేన్నిత్య మపరోక్షాత్మసిద్ధయే ।
అతిరాత్రాగ్నిహోత్రభస్మనాగ్నేర్భసితమిదం విష్ణుస్త్రీణి
పదేతి మంత్రైర్వైష్ణవగాయత్ర్యా ప్రణవేనోద్ధూలనం కుర్యాత్ ।
ఏవం విధినా గోపీచందనం చ ధారయేత్ ।
యస్త్వధీతే వా స సర్వపాతకేభ్యః పూతో భవతి ।
పాపబుద్ధిస్తస్య న జాయతే । స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి ।
స సర్వైర్యజ్ఞైర్యాజితో భవతి । స సర్వైర్దేవైః పూజ్యో భవతి ।
శ్రీమన్నారాయణే మయ్యచంచలా భక్తిశ్చ భవతి ।
స సమ్యగ్ జ్ఞానం చ లబ్ధ్వా విష్ణుసాయుజ్యమవాప్నోతి ।
న చ పునరావర్తతే న చ పునరావర్తతే ఇత్యాహ భగవాన్వాసుదేవః ।
యస్త్వేతద్వాధీతే సోఽప్యేవమేవ భవతీత్యోం సత్యమితి

**॥ ఇత్యుపనిషత్ ॥**

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో బలమింద్రియాణి చ । సర్వాణి సర్వం బ్రహ్మోపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోద నిరాకరణమ స్త్వనిరాకణం మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి వాసుదేవోపనిషత్సమాప్తః**